క్లుప్తంగా

విశ్వేశ్వరస్వామికి లక్ష బిల్వార్చన



విశ్వేశ్వరస్వామికి నిర్వహిస్తున్న లక్ష బిల్వార్చన

మామిడికుదురు: ఆదుర్రు గ్రామంలో ఉన్న సర్వమంగళ పార్వతీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం లక్ష బిల్వార్చన వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు పూజ్యం వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో ఈదరాడకు చెందిన పూజ్యం జగన్నాథశర్మ పర్యవేక్షణలో విశ్వేశ్వరస్వామికి పంచామృతాలతో అభిషేకాలు జరిపించారు. పార్వతీదేవికి కుంకుమార్చన నిర్వహించారు. ఉపాధ్యాయుల లక్ష్మీనర్సింహశర్మతో పాటు పలువురు భక్తులు ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

అవగాహన సదస్సు

సఖినేటిపల్లి: కేశవదాసుపాలెంలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంపై సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, గ్రామ, వార్డు వలంటీర్లకు జేసీఎస్ మండల ఇన్‌ఛార్జ్ నల్లి మోహన్ అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం విజయాలను వివరించాలని సూచించారు. పార్టీ నాయకుడు తాడి సహదేవ్ పాల్గొన్నారు.

ఎంపీడీఓ సమీక్ష

అయినవిల్లి: వివిధ శాఖల అధికారులతో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ తాడి శ్రీవెంకటాచార్య శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖాపరమైన పురోగతిపై చర్చించారు.

బేటీ బచావో.. బేటీ పడావో.. ర్యాలీ



కార్యక్రమంలో పాల్గొన్న బట్టేలంక పాఠశాల బాలికలు

మలికిపురం: సమాజంలో ఆడపిల్లలకు రక్షణ కల్పించాలని, వారికి ఉన్నత విద్య చదువుకునేందుకు ప్రోత్సహించాలంటూ బట్టేలంక, పడమటిపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలల విద్యార్థినులు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీపీవో వైకేడీ రమాదేవి ఆధ్వర్యంలో బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమం జరిగింది. బాల్య వివాహాలు, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, బాలల అక్రమ రవాణా, పౌష్టికాహారం తదితర విషయాలపై అవగాహన కల్పించారు. పాఠశాలల హెచ్‌ఎంలు ఎన్‌వీవీఎస్ఎస్ హనుమంతురావు, విద్యాసాగర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ప్రసన్నరాణి, సరోజినీదేవి పాల్గొన్నారు.

అవార్డు గ్రహీత రవికాంత్‌కు సన్మానం



రవికాంత్‌ను సన్మానిస్తున్న నేతలు

మామిడికుదురు: దుబాయ్‌లో జరిగిన అంతర్జాతీయ ఫొటోగ్రఫీ పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన మొగలికుదురుకు చెందిన కూర్మా రవికాంత్‌ను శుక్రవారం పలువురు అభినందించారు. బ్లాక్ అండ్ వైట్ విభాగంలో అవార్డు అందుకుని స్వగ్రామానికి చేరిన రవికాంత్‌కు ఘనంగా స్వాగతం పలికారు. జగ్గన్నపేట దేవాంగ సంక్షేమ సంఘం, మొగలికుదురు జనసేన నేతలు ఆయనను సన్మానించారు.

సంపూర్ణ పారిశుధ్యంతో వ్యాధుల నియంత్రణ



జొన్నాడలో పారిశుధ్య చర్యలను పరిశీలిస్తున్న వైద్య, ఆరోగ్య సిబ్బంది

ఆలమూరు: గ్రామీణ ప్రాంతాల్లో సంపూర్ణ పారిశుధ్యం నెలకొల్పేందుకు వీలుగా ప్రతి శుక్రవారాన్ని డ్రై డేగా పాటించాలని, సంపూర్ణ పారిశుధ్య చర్యలతో వ్యాధులను నియంత్రించవచ్చని చొప్పెల్ల, పెదపళ్ల పీహెచ్‌సీ వైద్యాధికారులు డి.మల్లికార్జున, పి.భవానీశంకర్, డి.సువర్చలాదేవి అన్నారు. ఆయా గ్రామాల్లోని ఆరోగ్య, ఆశా సిబ్బంది ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించి మెరుగైన ఆరోగ్యకర సమాజానికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా సిబ్బంది ర్యాలీలు నిర్వహించారు. సీహెచ్ఓ పి.రాధాకృష్ణ, ఎంపీహెచ్ఈఓ కె.జ్యోతికుమార్, హెల్త్ ఎడ్యుకేటర్లు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

అందరికీ అందుబాటులో ప్రభుత్వ వైద్యం

- ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు, ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్
- రూ.1.55 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం



ముద్రగెడ శేషమ్మ పీహెచ్‌సీ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు



వీరవల్లిపాలెం స్కూల్‌లో వంటపాత్రలను అందజేస్తున్న ఎమ్మెల్యే

అయినవిల్లి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో కార్పొరేట్ తరహా వైద్యాన్ని ఉచితంగా అన్ని వర్గాల వారికి అందిస్తున్నారని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు, ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ అన్నారు. శుక్రవారం వీరవల్లిపాలెం నాడు-నేడు నిధులు రూ.1.55 కోట్లతో నిర్మించిన ముద్రగడ శేషమ్మ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ప్రారంభించారు. సర్పంచ్ సలాది బుచ్చిరాజు సభకు అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే చిట్టిబాబు, ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ మాట్లాడుతూ వైద్యం, విద్య వంటి అవసరాలు సామాన్యులకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మారుమూల లంక గ్రామమైన వీరవల్లిపాలెంలో రూ.కోట్లతో ప్రభుత్వ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం శుభపరిణామమన్నారు. ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి ముద్రగెడ నాగయ్య వంశీకులు 50 సెంట్ల స్థలం ఇవ్వడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పి.గన్నవరం నియోజకవర్గ అబ్జర్వర్ చిట్టిరాజు, జెడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాసరావు, అయినవిల్లి విఘ్నేశ్వరస్వామి ఆలయ చైర్మన్ గుత్తుల నాగబాబు, పార్టీ అయినవిల్లి మండల అధ్యక్షుడు కుడుపూడి విద్యాసాగర్, పార్టీ విద్యార్థి విభాగం నాయకులకు మిండగుదిటి శిరీష్, ముద్రగడ నాగయ్య వంశీకులు ముద్రగడ గణేశ్వరరావు, ముద్రగెడ సీతారామరావు, ముద్రగెడ శ్రీనివాసరావు, ముద్రగెడ బాబీ, ముద్రగెడ పెదబాబు, ఆస్పత్రి వైద్యులు నక్కా సునీల్, ఆర్అండ్‌బీ ఈఈ బి.రాము, డీఈఈ కేఎస్ రాఘవ, ఏఈఈ టీఎస్‌వీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వంట పాత్రలు పంపిణీ

అయినవిల్లి: గోరుముద్ద పథకం కింద వీరవల్లిపాలెం జెడ్పీ హైస్కూల్‌కు వంట పాత్రలను ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలను నాడు-నేడు నిధులతో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దినట్టు పేర్కొన్నారు. అలాగే అయినవిల్లి పీఏసీఎస్ వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ప్రారంభించారు. ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు.

నాడు-నేడుతో అంగన్‌వాడీల అభివృద్ధి



కొత్తపేటలో అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీడీపీఓ శారద

కొత్తపేట: అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం నాడు-నేడు కార్యక్రమంతో చర్యలు చేపట్టిందని స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ పి.శారద తెలిపారు. ప్రాజెక్టు పరిధిలోని సొంత అంగన్‌వాడీ కేంద్రాల మరమ్మతుల కోసం ఒక్కో కేంద్రానికి రూ.5 లక్షలు మంజూరు కాగా, ఇందుకు ప్రణాళికలు రూపొందించేందుకు అంగన్‌వాడీ వర్కర్లకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సీడీపీఓ శారద మాట్లాడుతూ సెంటర్ రిపేర్లు, మరుగుదొడ్లు, ఎలక్ట్రికల్, వాటర్, కుళాయి కనెక్షన్, పెయింటింగ్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్టు వివరించారు. ఈ నిధుల్లో రూ.4 లక్షలు మెటీరియల్, రూ.ఒక లక్ష లేబరుకు ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. ప్రతి అంగన్‌వాడీ సెంటర్‌లో పిల్లల తల్లిదండ్రులతో కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. ఆ కమిటీ ఆధ్వర్యంలో నాడు-నేడు పనులు చేపట్టాల్సి ఉంటుందన్నారు. కమిటీ సభ్యులుగా ఎంపికైన వారు బ్యాంకు ఖాతాలు ప్రారంభించాలని చెప్పారు. ఈ నాడు-నేడు పనులు పూర్తి నాణ్యత ప్రమాణాలతో పూర్తిచేసేలా పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు టీఎస్‌వీ లక్ష్మి, బి.వీరలక్ష్మీదేవి, షేక్ ఫాతిమాబీబీ, సయ్యద్ జహంగీర్ సుల్తానా బేగం, వై.అరుంధతి, కె.చంద్రకళ, వై.హిమశ్రీ, కె.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

దేవతిలకులు ఎప్పుడూ నా వెంటే..

- ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి
- భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం



ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

ఆత్రేయపురం: రాష్ట్ర దేవతిలకుల సంఘం తరఫున కోనసీమ తిరుపతిగా ఖ్యాతికెక్కిన వాడపల్లి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో నూతనంగా నిర్మించిన దేవతిలకుల విశ్రాంతి భవనం, ఫంక్షన్ హాల్, శ్రీశ యడవిల్లి శివరామకృష్ణారావు భోజనశాల సముదాయాల ప్రారంభోత్సవంలో కొత్తపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి పాల్గొన్నారు. కొత్తపేట నియోజక వర్గంలో తనకు వెన్నంటే ఉంటూ, ఎల్లప్పుడూ అండదండలు అందిస్తున్న నియోజకవర్గ దేవతిలకుల తరఫున భవన నిర్మాణానికి ఆయన రూ.లక్ష విరాళం అందించారు. బాసా సత్యనారయణ దేవతిలకుల ట్రస్టు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన విశ్రాంతి భవనం, భోజనశాలను స్థల దాతలు బాసా సత్యనారాయణ, కుమారి దంపతులు ప్రారంభించారు. అదేవిధంగా అడ్డా వెంకటరత్నం, వెంకటేశ్వర్లమ్మ జ్ఞాపకార్థం నిర్మించిన లిఫ్ట్‌ను కుమారుడు, కోడలు అడ్డా కాశీవిశ్వేశ్వరరావు, లక్ష్మీ వెంకటసత్యవతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, దేవతిలకులు పాల్గొన్నారు.

'హలో మాదిగ- చలో అమలాపురం' తరలిరండి

ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ పిలుపు



కొత్తపేటలో మట్లాడుతున్న ఎమ్మెల్సీ ఇజ్రాయిల్

కొత్తపేట: 'హలో మాదిగ-చలో అమలాపురం' పేరుతో జిల్లాలో మాదిగ, మాదిగ ఉప కులాల ఆత్మీయ రాజకీయ మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ కోరారు. శుక్రవారం స్థానిక రామారావుపేటలో మహాసభ సన్నాహక సమావేశానికి ఎమ్మెల్సీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 11న అమలాపురం ఎత్తురోడ్డు వద్ద సత్తెమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో మాదిగ, మాదిగ ఉప కులాల ఆత్మీయ రాజకీయ మహాసభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇది తమ ఐక్యతను, బలాన్ని చాటుకునే సభ అని, జిల్లా వ్యాప్తంగా అందరూ మహాసభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట, రావులపాలెం, ఆత్రేయపురం మండలాలకు చెందిన మాదిగ నాయకులు పాల్గొన్నారు.

నరేంద్రపురంలో విష జ్వరాల విజృంభణ

డీఎంహెచ్ఓ దుర్గారావు సందర్శన



నరేంద్రపురంలో జ్వర బాధితులతో మాట్లాడుతున్న దుర్గారావు దొర

పి.గన్నవరం: మండలంలోని నరేంద్రపురం గ్రామంలో కొన్ని రోజులుగా విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. అనేక మంది జ్వరాలతో వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. కొందరు అమలాపురంలోని ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించారు. వైద్యాధికారులు గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో డీఎంహెచ్ఓ దుర్గారావు దొర శుక్రవారం నరేంద్రపురం శివారు గుత్తులవారిపాలెంలో పర్యటించారు. అమలాపురంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొంది, ఇటీవల డిశ్చార్జి అయిన ఇద్దరు పేషెంట్లను ఆయన పరామర్శించారు. వారి ఇళ్ల పరిసరాల్లో చేపట్టిన దోమల నియంత్రణ చర్యలను పరిశీలించారు. ఎవరికైనా జ్వరాలొస్తే ప్రభుత్వాస్పత్రులకు రావాలని సూచించారు. అమలాపురం ఏరియా ఆస్పత్రి, కొన్ని ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ పథకం కింద డెంగీకి చికిత్స అందిస్తున్నారని చెప్పారు. ఆయన వెంట జిల్లా మలేరియా అధికారి భరతలక్ష్మి, వైద్యాధికారి మౌనికామణి, సబ్ యూనిట్ ఆఫీసర్ రాజశేఖర్, ఆరోగ్య విస్తరణాధికారి శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు



కుంకుమ పూజలు నిర్వహిస్తున్న మహిళలు

ఆలమూరు: హిందూ ధర్మ ప్రచార మాసోత్సవాల్లో భాగంగా రాష్ట్ర దేవాదాయశాఖ ఆదేశాల మేరకు సూర్యారావుపేటలో శుక్రవారం కుంకుమ పూజలను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక నూకాంబిక అమ్మవారి చిన ఆలయ ఆవరణలో వేద పండితులు పి.నరసింహమూర్తి పూజలను నిర్వహించారు. భక్తుల లలితా సహస్ర పారాయణం విశేషంగా ఆకట్టుకుంది. పూజా సామగ్రిని ఆలయ కమిటీ చైర్మన్ నూకపెయ్యి సూరిబాబు, ఆలయ ఈఓ ఉండవిల్లి వీర్రాజు సమకూర్చారు. అనంతరం ఆలయ కమిటీ వ్యవస్థాపకుల కుటుంబ సభ్యులను గ్రామస్తులు సత్కరించారు. సర్పంచ్ చింతపల్లి వెంకటలక్ష్మి,ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

పి.గన్నవరం: ప్రస్తుత సీజన్లో జిల్లాలో ఇంతవరకూ 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఆర్‌బీకేల ద్వారా కొనుగోలు చేశామని జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్ వెల్లడించారు. మండలంలోని రాజులపాలెంలో శుక్రవారం ధాన్యం కల్లాల వద్ద రైతులతో ఆమె మాట్లాడారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు. అనంతరం జి.పెదపూడిలోని రైస్ మిల్లులో ధాన్యం అన్‌లోడ్ విధానాన్ని పరిశీలించారు. ఆమె వెంట పి.గన్నవరం డిప్యూటీ తహసీల్దార్ బి.గోపాలకృష్ణ ఉన్నారు.

కులగణన సర్వేలో ఉద్యోగులే కీలకం

అంబాజీపేట: సమగ్ర కుల గణన ప్రక్రియ ద్వారా ఆయా వర్గాల ప్రజలకు మరింత మెరుగైన పాలన అందించే కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు కీలకంగా వ్యవహరించాలని డీఎల్‌డీవో ఎం.ప్రభాకరరావు అన్నారు. అంబాజీపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కులగణన సర్వేపై శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. సర్వేలో కుటుంబ సభ్యుల ప్రాథమిక సమాచారంతో పాటు అన్ని వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించాలన్నారు. గణాంకాధికారి ఐ.వెంకట సుధాకర్ సర్వేపై శిక్షణ ఇచ్చారు. ఎంపీడీఓ కె.సత్యనారాయణమూర్తి, తహసీల్దార్ టి.మంగతాయారు, ఎంఎస్ఓ పుష్పరాజు తదితరులు పాల్గొన్నారు.

సంఘానికి ప్రభుత్వ గుర్తింపు



డిపో మేనేజర్‌కు గుర్తింపు పత్రాలను ఇస్తున్న సంఘ నాయకులు

రావులపాలెం: పీటీడీ వైఎస్సార్ ఎంప్లాయీస్ అసోసియేషన్‌కు ప్రభుత్వ గుర్తింపు వచ్చినట్టు సంఘ కార్యదర్శి జీపీ రావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు సంబరాలు చేశారు. బాణసంచా కాల్చి, స్వీట్లు పంచారు. అలాగే డిపో మేనేజర్ కేడీఎంఎస్ కుమార్‌కు గుర్తింపు ప్రతులను అందజేశారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వర్కింగ్ ప్రెసిడెంట్ పీపీ రావు, జాయింట్ సెక్రటరీ డీఎన్ రావు, పబ్లిసిటీ సెక్రెటరీ భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ ముఖచిత్రంపై అవగాహన అవసరం



జి.అగ్రహారంలో గ్రామ ముఖచిత్రాన్ని రైతులకు వివరిస్తున్న విద్యార్థులు

అంబాజీపేట: గంగలకుర్రు అగ్రహారం పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం రావేప్ విద్యార్థులు గ్రామీణ భాగస్వామ్య విశ్లేషాత్మక సదస్సు నిర్వహించారు. గ్రామ పటం, చలనశీలత పటం, క్రాప్ క్యాలెండర్, వెన్ చిత్రాలు చిత్రీకరించారు. వీటిద్వారా పంటసాగు వివరాలు, సాగునీటి కాలువలు, పాఠశాలలు, ఆలయాలు, సహజవనరులు, ఆర్‌బీకే, సచివాలయం, గ్రామ, మండల, జిల్లా ప్రభుత్వ కార్యాలయాలను తీర్చిదిద్దారు. సర్పంచ్ దొంగ నాగేశ్వరరావు, రైతులు, గ్రామస్తులు వారిని అభినందించారు.

ట్రాక్టర్ బోల్తా

అంబాజీపేట: కొబ్బరి డొక్క లోడుతో వెళుతున్న ట్రాక్టర్ అదుపుతప్పి అంబాజీపేట శివారు జయంతినగర్ వద్ద శుక్రవారం బోల్తా కొట్టింది. ముక్కామల నుంచి కొబ్బరి డొక్కతో అంబాజీపేట వస్తున్న ట్రాక్టర్ అదుపు తప్పడంతో ఈ సంఘటన జరిగింది. ఎవరికీ ప్రాణాపాయం జరగలేదు.

మళ్లీ జగన్, జగ్గిరెడ్డిని గెలిపించుకుందాం

- అముడ చైర్మన్ డేవిడ్‌రాజు, ఎంపీపీ మార్గన
- గ్రామాల్లో వై ఏపీ నీడ్స్ జగన్ జోరు



కొత్తపేటలో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న దేవిడ్‌రాజు, గంగాధరరావు



కడలిలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

కొత్తపేట: రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే ఇక్కడ ఎమ్మెల్యేగా చిర్ల జగ్గిరెడ్డిని, తద్వారా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకోవాలని అముడ చైర్మన్ గొల్లపల్లి డేవిడ్‌రాజు, ఎంపీపీ మార్గన గంగాధరరావు పిలుపునిచ్చారు. కొత్తపేట సచివాలయం-2 వద్ద శుక్రవారం సాయంత్రం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో వారు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. పార్టీ పతాకాన్ని డేవిడ్‌రాజు ఆవిష్కరించారు. సచివాలయం పరిధిలో డీబీటీ, నాన్ డీబీటీ కింద రూ.28 కోట్ల లబ్ధి చేకూర్చినట్టు డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ గత టీడీపీ పాలనను, నేటి వైఎస్సార్ సీపీ పాలనలో ఏమాత్రం పొంతన ఉండదన్నారు. గత పాలకులు హామీలపై ప్రజలను మోసం చేస్తే, జగన్ ప్రభుత్వం హామీలకు కట్టుబడి అమలు చేస్తోందన్నారు. దానికి నిదర్శనమే ఈ నాలుగున్నరేళ్ల విప్లవాత్మక పాలన అని వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ముత్యాల వీరభద్రరావు, సచివాలయ, బూత్ కమిటీ కన్వీనర్లు రాయుడు కృష్ణ, యార్ల బంగార్రాజు, ఈఓపీఆర్‌డీ సుబ్బారావు, గ్రామ కార్యదర్శి వీవీ రామస్ పాల్గొన్నారు.

సంక్షేమ పాలనతో స్వర్ణ యుగానికి నాంది

రాజోలు: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనతో స్వర్ణయుగానికి నాంది పలికారని ఏఎంసీ చైర్‌పర్సన్ గుబ్బల రోజారమణి అన్నారు. శుక్రవారం కడలి సచివాలయం వద్ద సర్పంచ్ చొప్పల గుణనాథ్ అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా ఏఎంసీ చైర్‌పర్సన్ రోజారమణి పాల్గొన్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ సీఎంగా జగన్‌మోహన్ రెడ్డిని విజయపథంలో నడిపించాలన్నారు. ఎలాంటి వివక్ష లేకుండా, అర్హత ఒక్కటే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. సచివాలయం వద్ద గ్రామంలోని లబ్ధిదారులకు మంజూరైన సంక్షేమ పథకాల వివరాల బోర్డును ప్రదర్శించారు. పార్టీ మండల అధ్యక్షుడు కట్టా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి మట్టా ఏడుకొండలు, ఎంపీడీఓ ఎన్.బాలాజీ, పార్టీ నాయకులు కంచర్ల శేఖర్, గుబ్బల మనోహర్, బత్తుల శ్రీను, బందారు కాశీ తదితరులు పాల్గొన్నారు.

నాగుల్లంకలో 'వై ఏపీ నీడ్స్ జగన్'

పి.గన్నవరం: మండలంలోని నాగుల్లంక గ్రామంలో జేసీఎస్ మండల కన్వీనర్ దొమ్మేటి దుర్గారావు ఆధ్వర్యంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రజలకు ప్రభుత్వ పథకాలను వివరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మంగం చిట్టిబాబు, కారుపల్లి శ్రీను, బొక్కా ఏడుకొండలు, చికిలే వెంకటేశ్వరరావు, దొమ్మేటి నాగలక్ష్మి, కొనుకు రమణ, బొక్కా హైమావతి, గుడాల దుర్గాభవాని, నూకపెయ్యి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు కొనసాగాలంటే..

సఖినేటిపల్లి: గుడిమూల పంచాయతీ వద్ద శుక్రవారం ఎంపీడీవో జి.భీమారావు అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. జెడ్పీటీసీ దొండపాటి అన్నపూర్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రస్తుతం అమల్లో ఉన్న సంక్షేమ పథకాలు నిరాటంకంగా కొనసాగాలంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని కోరారు. పార్టీ జెండాను మండల అధ్యక్షుడు కుసుమ చంద్రశేఖర్ ఎగురవేశారు. పంచాయతీ వద్ద సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును సర్పంచ్ దెందుకూరి శ్రీహరిరాజు, ఎంపీపీ వీరా మల్లిబాబు ఆవిష్కరించారు. పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ పెదపాటి నాగలక్ష్మి, నెడ్‌క్యాప్ డైరెక్టర్ పాటి శివకుమార్, జేసీఎస్ మండల ఇన్‌చార్జి నల్లి మోహన్, నాయకులు కోన ప్రభాకర్‌రావు, బీనబోయిన ఏసుబాబు, నల్లి సుధీర్, తాడి సహదేవ్ పాల్గొన్నారు.

కుందాలపల్లిలో..

పి.గన్నవరం: కుందాలపల్లిలో జేసీఎస్ మండల కన్వీనర్ దొమ్మేటి దుర్గారావు ఆధ్వర్యంలో శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమం జరిగింది. నియోజకవర్గ బూత్ కమిటీల కన్వీనర్ కొండేటి వెంకటేశ్వరరావు డిజిటల్ బోర్డును, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. పార్టీ నాయకులు సాధనాల రమేష్, పప్పుల రాంబాబు, పినిశెట్టి శ్రీను, పప్పుల కర్ణ, కాత్రు వెంకటేశ్వరరావు, మెల్లం మహలక్ష్మి ప్రసాద్ పాల్గొన్నారు.

జగన్ పాలనను కావాలంటున్న జనం

మామిడికుదురు: గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు వైఎస్సార్ సీపీ సర్కారులోనే ప్రజలకు అందుతున్నాయని జెడ్పీటీసీ కశిరెడ్డి అంజిబాబు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం మామిడికుదురు, ఆదుర్రు గ్రామాల్లో జరిగింది. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ పాల్గొన్నారు. పథకాల ద్వారా ప్రజలకు అందిన సాయాన్ని వివరించారు. జగన్ పాలనను జనం కోరుకుంటున్నారని చెప్పారు. సర్పంచ్‌లు గౌస్ మొహిద్దీన్, బళ్ల శ్రీనివాసరావు, ఎంపీటీసీలు గెడ్డం మహలక్ష్మమ్మ, వర్దినేని రాము, నయినాల సీతామహలక్ష్మి, పార్టీ మండల అధ్యక్షులు బొలిశెట్టి భగవాన్, కొమ్ముల రాము, జేసీఎస్ కన్వీనర్ జక్కంపూడి వాసు, పార్టీ నేతలు తులా గోపాలకృష్ణ, కుసుమ శ్రీనివాస్ పాల్గొన్నారు.



గుడిమూల సెంటర్లో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు



ఆదుర్రు సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ అంజిబాబు

అభివృద్ధి, సంక్షేమ ప్రదాత జగన్

మలికిపురం: కత్తిమండ పంచాయతీ వద్ద శుక్రవారం ఎంపీడీవో ముత్యం వీరాస్వామి నాయుడు అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. గ్రామాభివృద్ధిపై డిస్‌ప్లే బోర్డును నాయకులు ఆవిష్కరించారు. రూ.14 కోట్ల మేర అభివృద్ధి, సంక్షేమం అందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. సర్పంచ్ ఆరేటి రంగనాయకులు, ఎంపీటీసీ సీహెచ్ శ్రీనివాస్, మండల జేసీఎస్ ఇన్‌ఛార్జి చింతా రాజబాబు, మండల ఏఏంఎం చైర్మన్ నల్లి శివకుమార్, ఆర్‌వి పోతురాజు బాబులు, పీఏసీఎస్ చైర్మన్ కొల్లు సోమరాజు, కార్యదర్శి ఇంజేటి సుధాకర్‌బాబు, మాజీ సర్పంచ్ కొల్లు వెంకటేశ్వర్లు, కన్వీనర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న పాలన దేశానికే ఆదర్శం

అంబాజీపేట: గడిచిన నాలుగున్నరేళ్లుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న పాలన దేశానికే ఆదర్శనీయమని బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ పి.కె.రావు అన్నారు. మాచవరం సచివాలయం-4లో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వాసంశెట్టి చినబాబు ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం శుక్రవారం జరిగింది. సచివాలయం వద్ద పథకాల ఫ్లెక్సీని, పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కుసుమ సూర్యకుమారి ఇంటి వద్ద నవరత్నాలు, సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. ఎంపీటీసీ మట్టా పార్వతి, జేసీఎస్ మండల కన్వీనర్ దొమ్మేటి సత్యమోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు, కుసుమ శ్రీను, పేరీ శ్రీనివాస్, కుసుమ వరలక్ష్మి, ఉందుర్తి నాగబాబు పాల్గొన్నారు.



కత్తిమండలో కిట్ ఇస్తున్న నాయకులు